# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 4 జనవరి 2024 | THURSDAY, JANUARY 4, 2024 | HYDERABAD | పేజీలు : 8 PAGES










లక్డీకపూల్ నుంచి మెహిదీపట్నం వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ

• పత్తాలేని ప్రజా ప్రయోజనం

# రద్దీ మార్గంలో మెట్రో మాయం

సెంటర్ స్ప్రెడ్‌లో..

**బీహెచ్‌ఈఎల్ - మెహిదీపట్నం- లక్డీకాపూల్ మార్గాన్ని విస్మరించిన సర్కారు**

సోషల్ మీడియాలో నెటిజన్ల అసంతృప్తి

సుమారు రూ.7089 కోట్లతో కేంద్రానికి డీపీఆర్ పంపిన కేసీఆర్ ప్రభుత్వం

ట్రాఫిక్ అధ్యయనాల్లో అత్యధికంగా రాకపోకలు సాగించే మార్గంగా గుర్తింపు

**'అత్యధిక ప్రయాణికులకు** అందుబాటులో మెట్రో రైలు'... రెండు రోజుల కిందట హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో ప్రధానమైన అంశమిది. దీని ప్రాతిపదికనే నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉంది... కానీ వాస్తవానికి స్వయానా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) రూపొందించిన పలు అలైన్‌మెంట్లలో అత్యంత కీలకమైనది... బీహెచ్ఈఎల్– మెహిదీపట్నం– లక్డీకాపూల్ మార్గం. అత్యధికంగా ప్రయాణికులు ఉండటంతో పాటు నిత్యం లక్షలాది మంది వాహనదారులు ట్రాఫిక్ నరకాన్ని అనుభవిస్తున్నది కూడా ఈ మార్గంలోనే. వీటన్నింటికీ మించి హెచ్ఎంఆర్ఎల్ గతంలోనే ఈ అలైన్‌మెంట్‌పై సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందిస్తే కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ అలైన్‌మెంట్‌కు కూడా ప్రాధాన్యత ఇచ్చి ఉంటే బాగుండేదని సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 3 (నమస్తే తెలంగాణ)**

## సైట్‌లో మందుకొట్టారని కొట్టి చంపారు

బంజారాహిల్స్‌లో సెక్యూరిటీ గార్డుల అరాచకం

2

# అద్దె బస్సులు అరకొరె

## మహాలక్ష్మికి బస్సుల కొరత

నగరంలో 50 అద్దె బస్సులకే టెండర్లు ఖరారు

290 అద్దె బస్సులకు టెండర్లు దాఖలు చేయని యజమానులు

నగరంలో 340 అద్దె బస్సులకు టెండర్లు పిలిచిన ఆర్టీసీ

బస్సులు ఓవర్ లోడ్ అవుతున్నాయని అద్దె బస్సుల ఓనర్ల ఆందోళన

నేడు ఓనర్లను చర్చలకు పిలిచిన ఆర్టీసీ

చర్చలు విఫలమైతే రేపటి నుంచి సమ్మె

సెంటర్ స్ప్రెడ్‌లో..





బేగంబజార్‌లో బుధవారం ప్రజాపాలన దరఖాస్తులు అందిస్తున్న మహిళలు

# ఒక్కరోజే 2,93,568 దరఖాస్తులు

## ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ

గ్రేటర్‌లో ఇప్పటివరకు 16,48,369 దరఖాస్తుల స్వీకరణ

సిటీబ్యూరో, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాల వద్దకు ప్రజలు పోటెత్తుతున్నారు. అభయ హస్తంలో భాగంగా ప్రభుత్వం ప్రజాపాలన వేదికగా ప్రజల నుంచి దరఖాస్తులను 150 డివిజన్లలో స్వీకరిస్తున్నది. ఐదు రోజుల వ్యవధిలో ఇప్పటివరకు ప్రజలు సమర్పించిన దరఖాస్తులు మొత్తం 16,48,369లను అధికారులు స్వీకరించారు. ఇందులో అభయహస్తం కింద 1349202 దరఖాస్తులు ఉండగా, ఇతర అప్లికేషన్లు 299167 ఉన్నాయి. కాగా ఒక్క బుధవారమే 2,93,568 దరఖాస్తులను స్వీకరించినట్లు కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు.

**స్వీకరించిన మొత్తం దరఖాస్తులు**

| జోన్ | బుధవారం దరఖాస్తులు | మొత్తం దరఖాస్తులు |
|---|---|---|
| ఎల్బీనగర్ | 36265 | 214452 |
| చార్మినార్ | 80279 | 432933 |
| ఖైరతాబాద్ | 50429 | 276779 |
| కూకట్‌పల్లి | 46476 | 273291 |
| శేరిలింగంపల్లి | 28778 | 155297 |
| సికింద్రాబాద్ | 45027 | 264565 |
| కంటోన్మెంట్ | 6314 | 31052 |
| | 293568 | 1648369 |